క్లుప్తంగా

జోడో యాత్రలో జిల్లా నాయకులు



రేవంత్‌రెడ్డితో గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో జిల్లాకు చెందిన టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి నడిచారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ (బంగ్లా)లో కొనసాగుతున్న యాత్రలో గురువారం పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, చందు, కిరణ్, ప్రసాద్, భాను, లింగ రెడ్డి, వీరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ



సామగ్రి అందిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి

చేర్యాల(సిద్దిపేట): మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న కొబ్బరినూనె, సబ్బులను గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సందుల సురేష్, పచ్చిమడ్ల సతీష్, కో–ఆప్షన్ సభ్యులు పచ్చిమడ్ల అంజనీదేవి, ఆరోగ్యరెడ్డి, నాగేశ్వరరావు, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ ప్రభాకర్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక నిర్మాణానికి భూమిపూజ



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని ధర్మారంలో గురువారం రైతు కూస లింగారెడ్డికి చెందిన పశువుల పాక నిర్మాణ పనులను ఎంపీపీ మాలోతు లక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగ, సర్పంచ్ లత, ఉపసర్పంచ్ బాలమణికనకరాజు, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మసిరెడ్డితండా ఉపసర్పంచ్ రవి, మాజీ జెడ్పీటీసీ భీలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నంగునూరు(సిద్దిపేట): గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాల్లో జీవాలకు పరీక్ష చేయించాలని వైద్యాధికారి వేణగోపాల్ రైతులకు సూచించారు. గురువారం కొండంరాజ్‌పల్లిలో పశువైద్య శిబిరంలో 25 పశులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహించి 27 దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, బ్రహ్మాచారి, రాజిరెడ్డి, పరశురాములు, సత్యప్రకాశ్‌రెడ్డి, చతుర్వేది, శ్రీనివాస్, నరేశ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ



దేవతా పూజ నిర్వహిస్తున్న బ్రాహ్మణులు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. గణపతి పూజ, స్వస్తిహవచనం, పంచగవ్య ప్రాశస్తం, దీక్షారాధనలు చేశారు. స్థాపితా దేవతా పూజ, నవగ్రహ పూజలను నిర్వహించారు. గంగమ్మకు ప్రతీ ఇంటి నుంచి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించుకున్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా మంజుల

బెజ్జంకి(సిద్దిపేట): సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా బెజ్జంకి సర్పంచ్ ద్యావనపెల్లి మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు 13 మంది సర్పంచ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 23 మంది సర్పంచ్‌లు ఉండగా 13మంది సర్పంచ్‌లు బెజ్జంకి సర్పంచ్ ద్యావనపెల్లి మంజులను మండల ఫోరం అధ్యక్షురాలిగా ఎన్నుకున్నట్లు సంతకాలతో కూడిన ప్రకటన వెలువరిచారు.





కోమటిచెరువుకు కొత్త అందం

సిద్దిపేట బ్రాండ్ కోమటిచెరువు కొత్త అందం సంతరించుకుంది. ఇప్పటికే పర్యాటక, సాహసోపేత క్రీడలకు వేదికగా మారిన చెరువుపై యువత కోసం మరో అడ్వెంచర్స్ గేమ్ ముగింట్లోకి వచ్చింది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో రోల్ మోడల్‌గా మారిన చెరువులో రూ.1.5లక్షలతో అడ్వెంచర్ వాటర్ రోలర్ అనే కొత్త గేమ్‌ను గురువారం ఏర్పాటు చేశారు. అందులో ఒకరి నుంచి ముగ్గురు వరకు ఆడే అవకాశం ఉంది. నీటిపై తేలియాడుతూ గుండ్రంగా తిరిగే గేమ్. ఇది యువతకు చాలా ఉత్సాహంగా ఉంటుంది. దీన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు ప్రారంభించారు. –సిద్దిపేటజోన్

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



జెండా ఆవిష్కరణ అనంతరం దృశ్యం

సిద్దిపేటరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వ్యతిరేక విధానాలతో కార్పొరేట్ శక్తులకు తప్పా ప్రజలకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాల గ్రామంలో హాథ్ సే హాథ్ జోడోయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, బీసీ సెల్ అధ్యక్షుడు సూర్యవర్మ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు హామీల అమలులో విఫలం చెందాయన్నారు. నారాయణరావుపేటను కొత్త మండలముగా ఏర్పాటు చేయడం పేరుకు మాత్రమే ఉందని, ఇంకా పూర్తిస్థాయిలో శాఖలు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు మూడు మండలాలకు తిరుగుతూ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇమాముద్దీన్, మైనారిటీ నాయకులు కలీముద్దిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతల రాజ్‌వీర్, నాయకులు యాదగిరి, మహేందర్, గణేష్, రాములు, శంకర్, భిక్షపతి, గాయస్, అజ్జు యాదవ్, శంకర్, రంగారెడ్డి, అనిల్‌కుమార్, బాల్‌రాజ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న సెర్ప్ సిబ్బంది

వర్గల్(గజ్వేల్): సెర్ప్ ఉద్యోగులకు ఏప్రిల్ ఫస్ట్ నుంచి పేస్కేల్ వర్తింపజేస్తున్నట్లు అసెంబ్లీలో మంత్రి హరీశ్‌రావు ప్రకటించడంపై వర్గల్ మండల సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వర్గల్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పేస్కేల్ రావడానికి సహకరించిన మంత్రి హరీశ్‌రావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, జేఏసీ ప్రతినిధి సుభాష్‌గౌడ్, సీసీలు నర్సింలు, పద్మలత, స్వామి, సాయిలు, వీఓఏ లత, కోశాధికారి రేణుక, అకౌంటెంట్ లత పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌పై దృష్టి సారించాలి



ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న ఎంపీపీ పుష్పలత, తదితరులు

దుబ్బాకరూరల్: మండంలోని హబ్సీపూర్ గ్రామంలో రైతు మహమ్మద్ సాగు చేస్తున్న ఆయిల్‌పామ్‌ను ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతీ రైతు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు. అదే విధంగా అంతర పంటలైన కూరగాయాలు, ఇతర పంటలు సాగుచేసుకోవచ్చన్నారు. రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తుందన్నారు. గెలలు కోసిన తర్వాత వాటిని ఫ్యాక్టరీకి పంపించే రవాణా చార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతులు తప్పనిసరిగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్‌కుమార్, వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఈఓలు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): నంగునూరులోని తోకల కొండపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సీతారామచంద్రస్వామికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, అమిరిషెట్టి ప్రవీణ్ దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం శకటోత్సవం, బండ్లు తిరుగుట, బెజ్జంకి బృందం సభ్యులతో ఒగ్గు కథా కాలక్షేపం నిర్వహించారు.

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పరీక్ష



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్, సైన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాలుగు మండలాల స్థాయిలో సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్యం నుంచే సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు ఎక్కువగా విద్యను అభ్యసిస్తున్నారని, వారిని ప్రోత్సహించడానికి ట్రస్ట్ నిర్వాహకులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రాంప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, బాలుర హైస్కూల్ హెచ్‌ఎం బండారి మనీల, రమణారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం అవుసులోనిపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ కరుణాకర్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని రూ.40లక్షల నిధులతో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్: బీజేపీ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ వైఫ్యలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే భరోసా యాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజాగోస, బీజేపీ భరోసా పేరుతో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టాలని బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు 102 శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను నిర్వహించేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. ఇప్పటికే అన్ని శక్తి కేంద్రాలకు మెటీరియల్ పంపించామన్నారు. కేసీఆర్ సర్కార్ వైఫల్యాలపై ప్రజాగోస బీజేపీ భరోసా ద్వారా ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ అసెంబ్లీ కో–కన్వీనర్ వేణుగోపాల్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, నాయకులు దొడ్డి శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, వేణుయాదవ్, వీరాచారి, సతీష్, తోట సమ్మయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతు బీజేపీకే ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రుద్రోజు శివకుమార్ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుగ్గ రాజేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేశ్, మండల ప్రధాన కార్యదర్శులు మేడికాయల శీను, పొన్నాల బాబు, మండల ఉపాధ్యక్షుడు గోల్కొండ భాస్కర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కాసం అచ్యుత్‌రెడ్డి, జిల్లా నాయకులు బాపిరెడ్డి, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి స్వరూప, నాయకులు వెంకట్, రాజిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

మద్దూరు(హుస్నాబాద్): శక్తి కేంద్రాల బహిరంగ సవరణ విజయవంతం చేయాలని బీజేపీ జనగామ నియోకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని లద్నూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సాగిస్తున్న నియంతృత్వ అవినీతి పూరిత కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బీజేపీ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఒక్కొక్క కార్నర్ మీటింగ్ నిర్వహిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వీరయ్య, శేఖర్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చిన్నకోదూరు(సిద్దిపేట): రామంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..



నంగునూరు(సిద్దిపేట): విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిన్నకోదూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రాములు, సురేశ్‌కుమార్, సునీత, దేవిక, వాణి పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బోడుగాం పద్మ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నంగునూరు(సిద్దిపేట): నర్మేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చక్కని పాఠాలతో ఆకట్టుకున్న విద్యార్థులను హెచ్‌ఎం యాదగిరి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపేందర్‌రెడ్డి, గణేశ్, కనకయ్య, నరేందర్, ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిలు అభినందించారు.

'కంటి వెలుగు' శిబిరాలు ప్రారంభం



సిద్దిపేటరూరల్: శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేటరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం ఎంతో మంది పేదలకు చూపు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, ఎంపీపీ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ కొనయగారి సంతోష్‌కుమార్, సర్పంచ్ మాసశశి, ఉపసర్పంచ్ స్వామి, ఎంపీడీఓ మురళీధర్ శర్మ, నాయకులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మసిరెడ్డితండా గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ మంగ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు నానునాయక్, ఉపసర్పంచ్ రవి, మాజీ జెడ్పీటీసీ భీలునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: పట్టణంలోని 18వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, నాయకులు భాను, మధు, పుష్పాంజలి, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రిస్క్రిప్షన్ కోసం ఆర్డర్ చేయగా వచ్చిన కంటి అద్దాలను మిరుదొడ్డి గ్రామ పంచాయతీ వద్ద ఎంపీపీ గజ్జెల సాయిలు గురువారం పంపిణీ చేశారు. మిరుదొడ్డికి చెందిన 76 మందికి కంటి అద్దాలు వచ్చాయని పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ లింగమూర్తి, వైద్య సిబ్బంది రవి, సుధీర్, ఏఎన్‌ఎం విజయలక్ష్మి, ఆశకార్యకర్తలు లింగమ్మ, కవిత, కమలమ్మ, పంచాయతీ సిబ్బంది రాజు పాల్గొన్నారు.

హుస్నాబాద్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్ భాగ్యరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్, కో–ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఆయూబ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నీటి కొరతతో ఇబ్బందులు



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

దుబ్బాకరూరల్: మల్లన్నసాగర్ నీళ్ల కూడవెల్లి వాగుకు రావడంతో వాగు పూరాతన బ్రిడ్జి కూలింది. దాని పక్కనే గ్రామాలకు సరఫరా అయ్యే మంచి నీళ్ల పైప్‌లైన్ పగిలి పోయింది. దీంతో పోతరెడ్డిపేట గ్రామానికి నీళ్ల సరఫరా నిలిచిపోయింది. మూడురోజుల నుంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో బోరు బావుల వద్ద నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైప్‌లైన్ బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

◆ పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని పోతరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలంటూ సీపీఎం మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్‌రెడ్డి గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నాడని, వీధి దీపాలు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు వెలుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వీధి దీపాలకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భారం ప్రజలపై పడుతుందన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం, నర్సింహ్మారెడ్డి ఉన్నారు.

◆ బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ 3వ వార్డుకు చెందిన చెరుకు స్వామి ఇటీవల మృతి చెందాడు. స్వామి గతంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఇన్సూరెన్స్ చేయడంతో గురువారం ఆయన కుటుంబానికి రూ.2లక్షల చెక్కును కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి అందించారు.

◆ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కొండపాక(గజ్వేల్): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎస్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లిలో కన్నమైన వెంకటేష్‌కు రూ.40వేలు, దండుగుల రేణమ్మకు రూ.25 వేలు చింతల భిక్షపతికి రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమ్య, నాయకులు రవీందర్, రమేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

◆ ఔదార్యం చాటిన పూర్వ విద్యార్థి

నంగునూరు(సిద్దిపేట): తాను చదివిన పాఠశాలకు సాయం అందించి పూర్వ విద్యార్థి ఆదర్శంగా నిలిచిందని ఎంఈఓ దేశిరెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన చకిలం విజయ తన 50వ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విలువ చేసే సామగ్రి అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ నలుగురు పదో తరగతి విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, అమిరిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ స్టడీ మెటీరియల్స్ పంపిణీ

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు దాత ఆంగ్ల ఉపాధ్యాయుడు యూసుఫ్ సహకారంతో హెచ్‌ఎం భైరయ్య చేతుల మీదుగా గురువారం స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువర్ధన్‌రెడ్డి, గీత, రాజేందర్, ఉస్మాన్, రమేశ్, పీఈటీ తోట సతీష్ పాల్గొన్నారు.

◆ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

కొండపాక(గజ్వేల్): ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్, నాయకులు కోల రవీందర్‌తో కలిసి గురువారం మాట్లాడుతూ.. ఎంపీ పదవిలో కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి టెరరిస్టులా వ్యవహిస్తుండటం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్‌పై పెరుగుతున్న ఆదరణను చూసి టీపీసీసీ అధ్యక్షుడు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి వెళ్తున్నారన్న ప్రచారం సాగుతుండడంతో కాంగ్రెస్, బీజేపీలకు వణుకుపుట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహిపాల్, దశరథం, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ రైతు ప్రభుత్వం బీఆర్ఎస్

సిద్దిపేటరూరల్: రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ బీఆర్ఎస్ రైతుల ప్రభుత్వంగా మారిందని సర్పంచ్ రమేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఇటీవల సూర నర్సింలు రైతు మృతి చెందడంతో తండ్రి సూర ఎల్లయ్యకు రైతుబీమా రూ.5లక్షల ప్రొసీడింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చందర్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి, ఏఈఓ సుమిత్ర, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

◆ శివాజీ విగ్రహ ఆవిష్కరణ



మిరుదొడ్డి(దుబ్బాక): భారత జాతి వీరత్వానికి ప్రతీకగా నిలిచే ఛత్రపతి వీర శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఛత్రపతి శివాజీ సేన సభ్యులు అన్నారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో శివాజీ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవి, బాల్‌రెడ్డి, బాగులు, శ్రీహరి, గోపాల్, యాదగిరి, నవీన్, ఉప్పలయ్య, కృష్ణ, కిషన్, నారాయణ, వెంకటేశ్, స్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

◆ ముందస్తు అరెస్టులు సరికాదు

కోహెడ(హుస్నాబాద్): ప్రాథమిక ఉపకేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. గురువారం సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీల మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ హైదరాబాద్ వెళ్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఆయన వారితో మాట్లాడారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో 43 వేల మంది ఉద్యోగం చేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జగన్‌యాదవ్, రాంచంద్రారెడ్డి, శివకుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

◆ విద్యార్థులకు పౌష్టికాహారం



కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రతీ నెల సరిపడా పోషకాహారాన్ని సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ముందుకొచ్చింది. ఈ క్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు హరిబాబు, అమరేందర్‌లు హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహారాన్ని అందించారు. సామాజిక సేవా దృక్పథంతో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ, రాంచంద్రం, శంకరయ్య నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

◆ టీఐఈఆర్‌టీఏ కేలండర్ ఆవిష్కరణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్(టీఐఈఆర్‌టీఏ) 2023 సంవత్సర కేలండర్‌ను గురువారం సిద్దిపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రంగనాథ్, టీఐఈఆర్‌టీఏ నాయకులు సద్గుణ, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుమలత పాల్గొన్నారు.